నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023

RANGAREDDY

పేజీలు : 12
PAGES



కందుకూరు మండల పరిధిలో మెడికల్ కాజేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## సబితక్కకు లక్షకు పైగా..

# మెజార్టీ ఖాయం

- ఏడాదిలోనే మెడికల్ కాలేజీని అందుబాటులోకి తెస్తాం
- రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, రూ.300కోట్లతో ఆసుపత్రి భవన నిర్మాణం
- 150 మంది డాక్టర్లతో నిరంతర వైద్య సేవలు
- సబితమ్మ పట్టుబట్టి మెడికల్ కాలేజీని సాధించారు
- త్వరలో పాలమూరు ఎత్తిపోతల నీటిని పారిస్తం
- మీర్‌ఖాన్‌పేట్ బహిరంగ సభలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- మంత్రి సబితారెడ్డితో కలిసి కందుకూరు మండల పరిధిలో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసిన మంత్రి
- ఆమనగల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

'పట్టుబట్టి సబితక్క మెడికల్ కాలేజీని సాధించింది.. మీర్‌ఖాన్‌పేట్‌లో నిర్మాణం జరిగే మెడికల్ కాలేజీని ఏడాది కాలంలో అందుబాటులోకి తెస్తాం..' అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ ఫార్మాసిటీ సమీపంలో 300ఎకరాల్లో నిర్మించనున్న మెడికల్ కళాశాలకు మంత్రి సబితారెడ్డితో కలిసి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఆమనగల్లులోనూ పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మీర్‌ఖాన్‌పేట్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. రూ.176కోట్లతో మీర్‌ఖాన్‌పేట్‌లో మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నామని, మరో రూ.300 కోట్లతో 450 పడకలతో ఆసుపత్రిని కూడా నిర్మిస్తున్నామన్నారు. ఏ రోగ మొచ్చినా, నొప్పి వచ్చినా ఉస్మానియా ఆసుపత్రికి పోతున్నారని, బిడ్డ కాన్పుకు కోఠి దవాఖానకు వెళ్తున్నారని, ఇక మెడికల్ కాలేజీ అందుబాటులోకి వచ్చాక ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. 150 మంది డాక్టర్లతో నిరంతరం ప్రజలకు సేవలందనున్నాయని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల పథకం నీళ్లను త్వరలోనే కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో పారించి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. గత నెల మహేశ్వరానికి వెళ్లినప్పుడు ప్రజల్లో విశేష స్పందనను చూశానని, ప్రస్తుతం కందుకూరులోనూ అదే స్పందన కనబడుతున్నదని, సబితక్క లక్ష పైచిలుకు మెజార్టీతో గెలువడం ఖాయమన్న నమ్మకం ఉన్నదని పేర్కొన్నారు.

- రంగారెడ్డి, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)



మీర్‌ఖాన్‌పేటలో జరిగిన సభకు హాజరైన పార్టీ శ్రేణులు, ప్రజలు

## వికారాబాద్‌లో నేహాశెట్టి సందడి



వికారాబాద్ పట్టణంలో సినీ తార, డీజే టిల్లు సినిమా హీరోయిన్ నేహాశెట్టి సందడి చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని ఓ కార్యక్రమానికి హాజరై అభిమానుల కోసం డ్యాన్స్ చేసి అలరించారు.

– వికారాబాద్, అక్టోబర్ 1

8

## బీఆర్ఎస్‌లో చేరికల జోరు..

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల జోరు పెరుగుతున్నది. దశాబ్దాలుగా జరుగని అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమవుతున్నదని, తాము భాగస్వాములమవుతామని పార్టీలో చేరిన వారు పేర్కొంటున్నారు. ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో పామెన గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, వికారాబాద్, కొడంగల్ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

– న్యూస్ నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య